janodaya

# జనోదయ

RNI No - APTEL/2022/81596

కరీంనగర్ ఆదివారం 03.01.2026 సంపుటి : 03 సంచిక : 34 పేజీలు : 08 వెల: రూ.5


Karimnagar Sunday 04.01.2026 Volume: 03 Issue 34 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

## నాకు పునర్జన్మనిచ్చింది కొండగట్టు అంజన్న



2



## తెలంగాణ ఎన్నికల బరిలో

# జనసేన

- పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలి
- కొండగట్టు పర్యటనలో పార్టీ కార్యకర్తలకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఏపీ డిప్యూటీ సీఎం

తెలంగాణలో రానున్న అన్ని ఎన్నికల్లో.. అన్ని స్థానాల్లో జనసేన పోటీ చేస్తుందని, అందుకు తగ్గట్టుగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని ఆ పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లిలోని ఓ రిసార్ట్‌లో 400 మంది పార్టీ కార్యకర్తలతో పవన్‌కల్యాణ్ సమావేశమయ్యారు. 10

## తెలంగాణలో మళ్లీ పచ్చ జెండా?

తెర ముందుకు రానున్న పాత క్యాడర్

## అత్యంత అవసరార్థులకు న్యాయం అందించాలి



### సీజేఐ సూర్యకాంత్

**పాట్నా, జనవరి 3:** న్యాయవ్యవస్థలోని 'సహాను భూతి' న్యాయమైన సమాజాన్ని అన్యాయమైన సమాజం నుంచి వేరు చేస్తుందని, అత్యంత అవసరమైన సమాజాల వైపు న్యాయ ధోరణిని మలచాల్సిన అవసరం ఉందని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నొక్కి చెప్పారు. శనివారం పాట్నాలోని చాణక్య నేషనల్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. 'చాలా మంది యువ న్యాయవాదులు విజయం సాధించడానికి పనికి, మార్గదర్శకాలకు, అంచనాలకు పూర్తిగా లొంగిపోవాలని నమ్ముతారు. కొంతకాలం పాటు తీవ్రమైన కృషి అనివార్యమే. కానీ అది మిమ్మల్ని మీరు కోల్పోయేలా మారకూడదు. చట్టం మీ జీవితంలో ప్రతి మూలనూ ఆక్రమిస్తే న్యాయానికి అవసరమైన సానుభూతి, విచక్షణను కోల్పోయే ప్రమాదం ఉంది' అని సీజేఐ అన్నారు. 'ఈ విశ్వవిద్యాలయం నుంచి బయటకు వెళ్లేటప్పుడు చట్టం కేవలం ఆర్థిక స్థోమత ఉన్న వారికే కాదు దాని అవసరం ఉన్న ఎవరికైనా ఉందని గుర్తుంచుకోండి. మీ నైపుణ్యాలను, ప్రజల ప్రయోజనాల కోసం ఉపయోగించడం మీ బాధ్యత. నేను తంచూ చెప్పినట్టుగా మీరు చట్టాన్ని నేర్చుకున్నారా లేదా అన్నది ప్రశ్న కాదు. దానిని తిరిగి రూపొందించడానికి, అది అత్యంత అవసరమైన సమాజాల వైపు న్యాయ ధోరణిని మలచడానికి మీరు సిద్ధంగా ఉన్నారా అనేదే' అని ఆయన అన్నారు. న్యాయస్థానంలో ఉన్న ప్రతి కేసుకు పూర్తి విచారణ అవసరం లేదని, చాలా కేసులు మధ్యవర్తిత్వం, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా పరిష్కారమవుతాయని సీజేఐ సూర్యకాంత్ అన్నారు. ఇటీవల చండీగఢ్‌కు వచ్చిన ఆయన మధ్యవర్తిత్వం, కేసు వర్గీకరణ ద్వారా పెండెన్సీని తగ్గించడం, డిజిటల్ సాధనాలను జాగ్రత్తగా అమలు చేయడం వంటి అంశాలపై మాట్లాడారు. న్యాయం భవిష్యత్తు సాధ్యమైన చోట చర్చల పరిష్కారంలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మధ్యవర్తిత్వం వల్ల సమయం, ఖర్చు తగ్గించడమే కాక బంధాలను పెంచుతుందన్నారు. న్యాయం కేవలం మాటల్లో సిద్ధాంతంగా కాకుండా వాస్తవంగా అమల్లో ఉండాలని, అది అవసరమైన వారికి నేలపై ఉండి పనిచేయాలని తెలిపారు.



# సభకు రండి.. తేల్చుకుందాం

స్వంత పార్టీ ఎమ్మెల్యేల ప్రవర్తనపై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

## ➤ బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్

వివరాలు ..9లో..

సభకు రాకుండా తప్పించుకు తిరుగుతున్నారు

తోలుతీస్తామని.. ఇప్పుడేమో కుంటిసాకులా

కేసీఆర్ సభకు ఎందుకు రాలేదు?

బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభకు రాకుండా గులాబీ పార్టీ నేతలు తప్పించుకుతిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. బహిరంగ సభల్లో మాట్లాడటం కాదని.. సభకు రండి నిజాలు ఏంటో తేలుద్దామని సవాల్ విసిరారు.



## సెర్చ్ వారంట్ జారీచేసే అధికారం పోలీసులకు ఎక్కడిది?

## అది కోర్టుల పరిధిలోది కదా?.. హైకోర్టు ప్రశ్న

**హైదరాబాద్, జనవరి 3 :**

సెర్చ్ వారంట్ జారీచేసే అధికారం పోలీసులకు ఎక్కడిదని హైకోర్టు ప్రశ్నించింది. జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌లకు ఉండే అధికారాలను పోలీసులు తమ చేతుల్లోకి తీసుకోవచ్చా? అని అడిగింది. దీనిపై పూర్తిస్థాయిలో వివరణ ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. పోలీసు అసిస్టెంట్ కమిషనర్, కమిషనర్ స్థాయి అధికారులు తమంతట తాముగా సెర్చ్ వారంట్లు జారీ చేస్తుండటాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది.


# తిరుమల దేవస్థానానికి 23 లక్షల విరాళం

**సేవాభావాన్ని చాటుకున్న రేండ్ల సనత్ కుమార్**

**చైర్మన్ బీఆర్‌నాయుడికి చెక్కులు అందజేత**

**జనోదయ : పెద్దపల్లి**

మంథని నియోజకవర్గానికి చెందిన ప్రముఖ యువ పారిశ్రామిక వేత్త, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు రేండ్ల సనత్ కుమార్ తిరుమల తిరుపతి దేవస్థానానికి ఉదారమైన విరాళం అందజేసి తన సేవాభావాన్ని చాటుకున్నారు. కల్వచెర్ల గ్రామ వాస్తవ్యుడైన ఆయన ఇటీవల తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందించాలనే సంకల్పంతో విశేష విరాళాన్ని సమర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానాల పరిధిలో పనిచేస్తున్న ఎస్వీ ప్రాణదాత ట్రస్ట్‌కు 11 లక్షల 50 వేల రూపాయలు, అలాగే పక్షుల సంరక్షణ కోసం ఏర్పాటైన బర్డ్ ట్రస్ట్‌కు మరో 11 లక్షల 50 వేల రూపాయల చొప్పున మొత్తం 23 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ చెక్కులను తిరుమలలోని చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో దేవస్థానాల చైర్మన్ బీ ఆర్ నాయుడుకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన వర్గాలు స్పందిస్తూ, ప్రాణదాత ట్రస్ట్ ద్వారా పేదలకు వైద్య సేవలు, అత్యవసర చికిత్సలు అందిస్తున్నామని, బర్డ్ ట్రస్ట్ ద్వారా ప్రకృతి సంరక్షణ, పక్షుల పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని వెల్లడించారు. ఈ ట్రస్టులకు అందిన విరాళాలు సేవా కార్యక్రమాల విస్తరణకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. సామాజిక బాధ్యతను గుర్తించి, ఆధ్యాత్మికతతో పాటు సేవా భావాన్ని మిళితం చేస్తూ రేండ్ల సనత్ కుమార్ చేసిన ఈ విరాళం ప్రజల్లో ప్రశంసలు పొందుతోంది. వ్యాపార రంగంలో తనకున్న స్థిరమైన స్థానాన్ని సమాజ హితానికి ఉపయోగించుకోవాలనే ఆయన ఆలోచన యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానాల సేవా కార్యక్రమాలకు ఇలాంటి సహకారం మరింత బలం చేకూరుస్తుందని అభిప్రాయ పడుతున్నారు.



# నాకు పునర్జన్మనిచ్చింది కొండగట్టు అంజన్న

**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**జనోదయ, జగిత్యాల ప్రతినిధి**

ఏపీ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామిని శనివారం ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రూ. 35.19 కోట్ల తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో భక్తుల వసతి కోసం 96గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి పవన్ కళ్యాణ్ భూమి పూజ చేశారు. పవన్ కళ్యాణ్ తోపాటు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ కొండగట్టు అంజన్న అంటే నాకు సెంటిమెంట్. అంజన్న ఆశీస్సులతోనే ప్రమాదం నుంచి బయటపడ్డ కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అభివృద్ధికి నా వంతు సాయం చేస్తానని పవన్ అన్నారు. గతంలో దర్శనానికి వచ్చినప్పుడు దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని కోరారు. తిరుమల తిరుప తి దేవస్థానం సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది. అంజన్న ఆశీస్సులతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పవన్ అన్నారు. గిరి ప్రదక్షిణ అంశాన్ని






నా దృష్టికి తెచ్చారు. కొండగట్టు గిరి ప్రదక్షిణకు సహాయం చేస్తామని పవన్ చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి పవన్ కళ్యాణ్ కృతజతలు తెలిపారు. రేవంత్ రెడ్డి పూర్తిగా సహకరిస్తున్నారని, ఆంజన్న ఆశీస్సులు ఉండాలని పేర్కొన్నారు.

# మున్సిపల్ ఓటర్ల జాబితాలో తప్పులు సవరించాలి

**ఆర్‌డిఓకి వినతిపత్రం**

**భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు**




**జనోదయ,జగిత్యాల ప్రతినిధి**

మున్సిపల్ అధికారులు రూపొందించిన ఓటరు జాబితా తప్పుల తడకగా ఉంది దానిని సవరించుట గురించి శనివారం స్థానిక ఆర్డీవో ఏవోకి వినతిపత్రం సమర్పించారు భారత్ సురక్ష సమితి నాయకులు. వారు మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల మున్సిపల్ అధికారుల రూపొందించిన ఓటరు జాబితా తప్పుల తడకగా ఉంది అధికారుల తప్పిదంతో ఆరు కిలోమీటర్ల దూరంలో గ్రామంలో ఉండాల్సిన ఓటర్లు పట్టణంలోకి వచ్చారన్నారు.ఓటరు జాబితాపై పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల పట్టణంలో ఇదివరకు 48 వార్డులు ఉండగా వాటిని 50 వార్డులకు పెంచారు. వాటి హద్దులు కూడా ఏర్పాటు చేసి తుది నోటిఫికేషన్ వెలువరించారు. ప్రస్తుతం జగిత్యాల మున్సిపల్లో 50 వార్డులలో 96,410 ఓటర్లు ఉండగా, 149 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసి జాబితాను మున్సిపల్ కార్యాలయంతో పాటు వివిధ కార్యాలయాలలో ముసాయిదా జాబితాను ప్రకటించారు. జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామ పంచాయతీలో ఉన్న 100 మంది ఓటర్లను సుమారు 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 19 వార్డు శంకులపల్లి ప్రాంతంలో చేర్చారు. పలు వార్డుల్లో ఓట్లను తొలగించి వేరే ప్రాంతానికి చెందిన వారిని కొన్ని వార్డులో చూపారు. రెండు ఇళ్ల పక్కపక్కనే ఉంటే ఓ ఇంటిని ఈ వార్డులో చూపగా మరో ఇంటిని మరో వార్డులో చూపారన్నారు.ఇక ధర్మపురి రోడ్డులో ఉన్న వార్డులలో అయితే ఎన్నో ఏళ్ల ఆయా వార్డులను జాతీయ రహదారి విడదీస్తుంటే మున్సిపల్ అధికారులు మాత్రం రోడ్డుకు అవతలివైపు విజయపురి కాలనీకి చెందిన మరో వార్డులో ఉన్న ఓటర్లను మిషన్ కాంపౌండ్లో, మిషన్ కాంపౌండ్లో ఉన్న ఓటర్లను విజయపురి కాలనీలో చూపించారు. ఇక ధరూర్ క్యాంపులోని 12 వార్డులో ధరూర్ గ్రామానికి చెందిన సుమారు 80 మంది ఓటర్లతో పాటు కరీంనగర్ రోడ్డు అవతల 8వ వార్డులో ఉండే గోత్రాల కాలనీకి చెందిన 40 మంది ఓటర్లను చేర్చారు. 50 వార్డులలో సగానికి పైగా తప్పుల తడకగానే ఓటరు జాబితా రూపొందించినట్లు తెలుస్తోంది. ఓటరు జాబితాను సవరించి ఎన్నికలు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసి ఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కషినాథం ,పుప్పల సత్యనారాయణ , బిజెపి సీనియర్ నాయకులు అరవ లక్ష్మి,జిల్లా కార్య దర్శి సింగం గంగాధర్ ,జిల్లా సామాజిక సమర్సత అధ్యక్షులు చిట్ల గంగాధర్ ,వేముల దేవరాజం,ఎడ మల వెంకట్ రెడ్డి, నాయిని సంజీవ్ రావు ,దోనకంటి రాజేశ్వర్ రావు, పరాంకుశం నరేందర్, కే కృష్ణ , సిరిపురం గంగారాం కొకొండ బాలన్న,అనుమాండ్ల భుజంగం పాల్గొన్నారు.

# బాలపెల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటు

**పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి దాతృత్వం**

**జనోదయ, జగిత్యాల ప్రతినిధి, జనవరి 03**



జగిత్యాల జిల్లా బాలపెల్లి గ్రామ అభివృద్ధిలో భాగంగా భద్రత పరిరక్షణకు ముఖ్యంగా గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ప్రముఖ దాత, నాయకుడు పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి ముందుకు వచ్చారు.గ్రామ భద్రతను మెరుగుపరచే లక్ష్యంతో ఏర్పాటు చేయబోయే సీసీ కెమెరాల కోసం రూ. 20,000 విరాళంగా అందజేశారు. ఆయన చూపిన ఈ దాతృత్వం గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. ఇటీవల గ్రామంలో చోటుచేసుకున్న దొంగతనాల ఘటనల నేపథ్యంలో, భద్రత పరంగా జాగ్రత్తలు అవసరమయ్యాయి. దీనికి స్పందించిన రవీందర్ రెడ్డి, తక్షణమే స్పందించి ఈ ఆర్థిక సహాయం అందించడం విశేషం. రవీందర్ రెడ్డి గ్రామ అభివృద్ధిలో ఎన్నోసార్లు తన ముద్రవేశారు" అంటూ ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామ భద్రత మెరుగవుతుందని, పిల్లలు, మహిళలు రాత్రివేళల్లో భయపడకుండా తిర గగలరని అభిప్రాయపడ్డారు.సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ తరహా చర్యలు మరికొంత మంది దాతలకు ప్రేరణ కలిగిస్తాయన్నారు.

## విశ్వబ్రాహ్మణులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

**సీఎం రేవంత్ రెడ్డికి రామగుండం ఎమ్మెల్యే వినతి పత్రం**



**జనోదయ, గోదావరిఖని, డిసెంబర్ 03:** రాష్ట్రవ్యాప్తంగా విశ్వబ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకుంటామని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. ఈ మేరకు హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే శనివారం మర్యాద పూర్వకంగా కలిసి విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం అందించారు. ప్రధానంగా విశ్వబ్రాహ్మణులకు 50 సంవత్సరాల వయసు వారికి పెన్షన్ ఇవ్వాలని కోరారు. అలాగే పుస్తె-మట్టెలు తయారీ విషయంలో కేవలం వారికే అవకాశం ఇవ్వాలన్నారు. జువెల్లరీ షాపులలో వీటిని అమ్మకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. విశ్వబ్రాహ్మణులు ప్రధానంగా సూక్ష్మ పరంగా(కంటి చూపు) పనులు నిర్వహిస్తారన్నారు. అందుకే కేవలం వీరి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రభుత్వ పరంగా ఉపాధి, భద్రతా కల్పించాలని సీఎంను కోరారు. ఆయన వెంట పెద్దపల్లి ఎమ్మెల్యేలు విజయ రమణారావు, దానం నాగేందర్ ఉన్నారు.

## నోటిపై అదుపు మంచికి మథుపు

నోరు మంచిదైతే ఊరు మంచిదనే
సామెత అక్షర సత్యం
మానవ శరీరంలో నాలుక చిన్నదే
మన నాలుక మన మంచి తనానికి
దుష్ట స్వభావానికి వాహిక
నోరు జారితే తిరిగి తీసుకోలేము
అనవసర తగాదాలు కొట్లాటలు
చిలికి చిలికి గాలి వానలా మారి
ఒకరిని ఒకరు హతమార్చుకునే
సంస్కృతి రాజ్యమేలుతుంది
మాట తప్పని వాడు
తనను తాను రక్షించుకుంటాడు
నిప్పు రవ్వ చిన్నదైనా గాలికి ఎగిరి
అడవిని తగుల బెడుతుంది
నాలుక కూడ అగ్నిలాంటిదే
నాలుక చిన్నదే అయిన
మన పాపములను పెంచుతుంది
అబద్ధపు మాటలు అవాస్తవాలు
వంకర మాటలు అసత్యాలు
కల్లిబొల్లి మాటలతో కలహాలు
కుట్రలు కుయుక్తులు హత్యలు
శాంతి తరిగి హింసోన్మాధం పెరిగి
అభివృద్ధి మందగించి
సామరస్యం సంఘీభావం తగ్గి
ప్రగతి పురోగతి మందగిస్తుంది
ఒకే నోటి నుండి శుభ వచనాలు
శాపనార్థాలు పలుకుతాం
ఒకే నీటి బుగ్గలోంచి ఉప్పు నీరు
మంచినీరు రావు
ఒకే నోటి నుండి శుభాలు
శాపాలు పలుకుతాం
పొగడ్తలు తెగడ్తలు
ఖండనలు థంఢనలు
జాలు వారుతాయి
నోటి నుండి మంచి మాటలు పలుకుదాం
చెడు పలుకుండ నోటిని అదుపులో ఉంచుదాం
మంచి మాటల పూతోటలో
మమత మానవీయత వికాసంతో
నోటి పై అదుపు మంచికి మథుపు



**నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు**
**తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం**
**కరీంనగర్ 9440245771**

# జర్నలిస్టుల సమస్యలు...సవాళ్ళు




తెలంగాణ రాష్ట్రం, దేశ రాజకీయ చరిత్రలో అసాధారణమైన ఉద్యమం ద్వారా జన్మించింది. ప్రారంభంలో మీడియా స్వేఛ్ఛ, ప్రగతిశీల వార్తాపత్రిక వ్యవస్థకు నిరీక్షణలు కల్పించింది. కానీ, ఇటీవల కాలంలో, రాష్ట్రంలోని జర్నలిజం, అలాగే జర్నలిస్టు సంఘాలు తీవ్రమైన సంక్షోభాలను, అంతర్గత విభేదాలను ఎదుర్కొంటున్నాయి. ఇక్కడ అధికారం, దర్పం, ప్రభుత్వంతో 'లాలూచీ' పడిన నేతలు, వారి నిర్లక్ష్యం వల్ల సామాన్య జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిశీలించదగినవి.

**నేతల పాత్ర .. 'లాలూచీ' సంస్కృతి:**

తెలంగాణలోని పెద్ద జర్నలిస్ట్ యూనియన్లలో కొన్ని కీలకమైన పదవుల్లో ఉన్న నాయకులు ప్రభుత్వంతో ఎంతో దగ్గర సంబంధాలు పెంచుకున్నారు. వారు 'అధికార దర్పం'తో ప్రవర్తిస్తూ, యూనియన్ అంతర్గత విమర్శలను అణిచివేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో పొత్తు (జీవోలతో సహవాసం) వారి రోజువారీ రాజకీయంగా మారింది. ఇటీవల కాలంలో, ప్రభుత్వ ఉన్నతాధికారులతో జర్నలిస్టు నాయకులు కలిసి పార్టీలు చేసుకోవడం, సందర్శనలు చేయడం సామాన్య దృశ్యమయ్యాయి. ఈ 'లాలూచీ' వల్ల, యూనియన్లు స్వతంత్రంగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడే సామర్థ్యాన్ని కోల్పోతున్నాయి. బదులుగా, అవి ప్రభుత్వ ప్రచార యంత్రాలుగా మారిపోతున్నాయి.

**'లాబీ'కి ప్రయోజనాలు, ఇతరులపై వివక్షత:**

ఈ నేతలు, ప్రభుత్వానికి అనుకూలంగా వార్తలు, వ్యాఖ్యలు, వ్యాసాలు రాసే జర్నలిస్టుల 'లాబీ'ని పెంపొందిస్తున్నారు. ఈ 'లాబీ'లో ఉన్నవారికే ప్రభుత్వ ప్రయోజనా లు, ప్రకటనలు, అనుకూల వార్తలకు ప్రాపృత, వ్యక్తిగత లాభాలు మొదలైనవి వారికి సులభంగా లభిస్తున్నాయి. మరోవైపు, ప్రభుత్వ విధానాలపై ప్రశ్నించే, సమాజంలోని వెలుపలి వాస్తవాలు, ప్రభుత్వ విధానాల లోపాలను, సమస్యలకు ప్రాధాన్యతనిచ్చే జర్నలిస్టులను వివక్షతకు గురిచేస్తున్నారు. వారి వార్తలకు ప్రాపృత తగ్గుతోంది, వారిని 'వ్యవస్థ విరోధులు'గా లేబుల్ చేస్తున్నారు. ఈ వివక్షత వల్ల మాధ్యమాల్లోనే పెద్ద విభజన ఏర్పడింది.

**ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల మధ్య విభేదాల సృష్టి:**

ఇటీవల కాలంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల మధ్య కృత్రిమమైన విభేదాలు సృష్టించబడుతున్నాయి. కొన్ని యూనియన్లు, ప్రభుత్వ మద్దతుతో, ఒక రకాన్ని మరో రకానికి వ్యతిరేకంగా నిలబెట్టడం,ఈ రంగంలో గతంలో ఉన్న సమస్యలను ఏకంగా ఎదుర్కోవడానికి బదులుగా వారిని విభజించడం జరుగుతోంది. ఇది జర్నలిస్టుల ఐక్యతను బలహీనపరచి, వారి వ్యవస్థాగత అభ్యంతరాలను సమర్థవంతంగా ముందుకు తెచ్చుకోవడానికి అడ్డంకిగా మారుతోంది. ఈ విభజనను నిర్వహించడంలో కొందరు యూనియన్ నేతలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.

**'డేగ' పర్యవేక్షణ మరియు బ్లాక్మెయిల్ ఆరోపణలు:**

జర్నలిస్టుల 'వృత్తి పరంగా క్వాలిఫికేషన్' నిర?యించడం అనే పేరుతో, వారి వృత్తి ప్రవృత్తిపై ఒక రకమైన 'డేగ' పర్యవేక్షణ విధానం అమలులో తేవటానికి కొందరు నేతలు ప్రభుత్వం పెంచిన చేరి. ఏళ్ళ తరబడి వృత్తిలో కొనసాగుతున్నా .. వారికి ఉన్న చిన్నా చితకా ప్రయోజనాలకు కూడా ఎసరు పెట్టడానికి... ఎవరు జర్నలిస్టులు ? ఇది ఎవరు 'మంచి జర్నలిస్టు', ఎవరు 'చెడు జర్నలిస్టు' అనేదాన్ని ప్రభుత్వానికి అనుకూలమైన కోణంలో నిర్వచించడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని వృత్తిలో ఏళ్ళ తరబడి ఉన్న వారిలో సైతం ఆందోళన మొదలైంది. ఈ పర్యవేక్షణ కింద, జర్నలిస్టులు స్వేచ్ఛగా రాయడానికి భయపడుతున్నారు. అంతేకాక, ప్రభుత్వ అనుకూల లాబీలో ఉన్న కొందరు నేతలు, సహచరులు బ్లాక్మెయిల్ ఆరోపణలకు కూడా పాల్పడుతున్నారనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ విధానాలను విమర్శించే జర్నలిస్టులపై అవాస్తవ కేసులు, నేరాల ఆరోపణలు చేయడం , ఉన్న కొద్దిపాటి ప్రయోజనాలు లేకుండా చేయటం లేదా వారి కెరీర్లను నాశనం చేయడానికి ప్రత్యక్ష, పరోక్షంగా బెదిరింపుల లీకులు ఇవ్వడం, వార్తలు వాయువేగంతో వ్యాపించటం భయానక సంఘటనలు సంభవించాయి. అవి సైలెంట్‌గా చాపకింద నీరులా ప్రవహిస్తున్నాయి.

**పరిణామాలు మరియు మార్గం:**

ఈ పరిస్థితుల వల్ల తెలంగాణలోని మీడియా వృత్తి తీవ్రమైన విశ్వసనీయతా సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది.గత ప్రభుత్వం ఇచ్చిన మేరకు కూడా ఎక్రిడేషన్ కార్డులు లభించని పరిస్థితి. స్వతంత్ర, నిష్పక్షపాత వార్తాపత్రిక / ఛానల్ అనే దానిపైనే ప్రజల విశ్వాసం (క్రెడిబిల్టీని) దెబ్బతింటోంది. సామాన్య జర్నలిస్టులు ఉద్యోగ భద్రత లేమి, వృత్తిపరమైన ఒత్తిడి మరియు నిరంతర భయ వాతావరణంలో పనిచేయాల్సి వస్తోంది.తెలంగాణ రాష్ట్ర సిద్ధి కోసం అనేక త్యాగాలు చేసి, ఐక్యంగా ఉద్యమం చేసిన చరిత్ర ఉండి గతంలో కంటే పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. గతమే అనేక విధాలుగా మేలు అనే పరిస్థితి వచ్చింది.

తెలంగాణలో జర్నలిజాన్ని ఈ సంక్షోభం నుండి బయటపడించాలంటే, మొదట యూనియన్లలోనే స్వఛ్ఛమైన, పారదర్శకమైన ఎన్నికలు జరగాలి. యూనియన్ నేతలు తమ సభ్యులకు బాధ్యత వహించేలా ఒక విధానం ఉండాలి. ప్రింట్, ఎలక్ట్రానిక్, రీజనల్, నేషనల్ మీడియాల నుండి వచ్చే జర్నలిస్టులందరూ ఐక్యంగా నిలవాలి. మీడియా సంస్థలు తమ స్వంత జర్నలిస్టులకు భద్రత, స్వేచ్ఛ, శిక్షణ, వృత్తి పరంగా నైపుణ్యం ఆధునిక సాంకేతిక మెళుకువలు కల్పించేలా శిక్షణ చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా గ్రామీణ విలేకరులకు ఈ రంగంలో శిక్షణ అవసరం, ఆర్థిక ప్రయోజనాలు, గృహ వసతి, పిల్లల విద్య, వైద్యం తదితర గత పాత డిమాండ్లను తీర్చేలా యూనియన్ నేతలు నిర్ణయాలు తీసుకోవాలి. చివరకు, ప్రభుత్వం జర్నలిస్టులతో సంభాషించే విధానాన్ని మార్చుకోవాలి. 'ప్రయోజనాలు ఇవ్వడం/ తీసివేయడం' వంటి మార్గాలకు బదులుగా, విమర్శనాత్మక సూచనలకు, సలహాలకు, ప్రజాస్వామ్య విలువలకు, ప్రజాభిప్రాయాన్ని వ్యక్తం చేసే స్వేఛకు కూడా స్థానం ఇచ్చే ఓపెన్ డైలాగ్ వ్యవస్థను ప్రోత్సహించాలి. లేకపోతే, తెలంగాణ ఉద్యమం సాధించిన ప్రజాస్వామ్య విలువలకు, ముఖ్యంగా వ్యక్తీకరణ స్వేచ్ఛకు మీడియా రంగంలోనే చెరగని మరక పడే ప్రమాదం ఉంది. జర్నలిస్టులు కూడా నిష్పాక్షికంగా వార్తలు రాయాలి.చక్కటి భాష వాడాలి,నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ,లేని ఏ వృత్తి కూడా రాణించదు.పని చేస్తున్న వార్తా సంస్థకు/ ఛానల్‌కు చెడు పేరు రాకుండా చూసుకోవాలి.కుల,మతాలకు, ప్రలోభాలకు, పార్టీలకు లొంగకుండా వీటికి అతీతంగా వ్యక్తిత్వం, ఆత్మ గౌరవం కలిగి ఉండాలి.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
**9849328496**

## రచనలకు ఆహ్వానం

నిత్య నూతనంగా వెలువడుతూ ఆశేష పాఠకాదరణ పొందుతున్న 'జనోదయ' , వాస్తవం తెలుగు దినపత్రికకు సమకాలీన రాజకీయ, సామాజిక, ఆర్థిక, విద్య,వైద్యం, స్పోర్ట్స్, వ్యవసాయం, శాస్త్రసాంకేతికం, సాహిత్యం, కథలు, నవలలు, వినోదం ..ఇలా అనేక అంశాల మీద వ్యాసాలు, రచనలకు ఆహ్వానం. మీ రచనలను కంపోజ్ చేసి కింది వాట్సాప్ నంబర్‌కు పంపాలి.

ఎడిటర్
వాస్తవం, జనోదయ
తెలుగు దినపత్రిక
8074124190

**నోట్ :** అంశం ఏదైనా విభిన్న శైలిలో, పాఠకులకు హత్తుకునేలా, విజ్ఞానాన్ని పంచేలా ఉండాలి. కంపోజ్ చేసిన వ్యాసాలకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుంది. వ్యాసాల ప్రచురణ విషయంలో సంపాదకుడిదే తుది నిర్ణయం.ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు.

రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు రాజకీయ, ఆర్థిక,సామాజిక,సాహిత్య వ్యాసాలతోపాటు ఇతర వార్తల కవరేజీ సమాచారాన్ని పంపడానికి

ఆహ్వానం

8074124190
9618616110




మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy




### ప్రత్యేక తెలంగాణ కోసం నాడు కొట్లాడిన యువతే

# నేడు కొలువులకోసం కొట్లాట



తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నది ఒక సాధారణ రాజకీయ విజయం కాదు.. అది ప్రజల ఆత్మగౌరవం, ఆకాంక్షల ఫలితం. ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రజలు, ముఖ్యంగా యువత పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుంది. అయితే రాష్ట్ర అవతరణ తర్వాత సాగుతున్న సమకాలీన రాజకీయం ప్రజల ఆశలకు ఎంతవరకు న్యాయం చేస్తోందనే ప్రశ్న నేడు ప్రతి తెలంగాణ వాసిని ఆలోచింపజేస్తోంది.తెలంగాణ ఏర్పాటయ్యాక సాగునీరు, విద్యుత్, సంక్షేమ పథకాల విషయంలో కొన్ని సానుకూల మార్పులు కనిపించినా, నిరుద్యోగం, రైతుల సమస్యలు, యువత ఉపాధి అవకాశాల కొరత వంటి అంశాలు ఇంకా పూర్తిగా పరి ష్కారం కాలేదు. రాజకీయాలు ప్రజా సమస్యల పరిష్కారానికి కేంద్రీకృతం కావాల్సిన సమయంలో, పార్టీ రాజ కీయాలు, ఆరోపణలు–ప్రత్యారోపణలకే పరిమితమవుతున్నాయనే భావన ప్రజల్లో పెరుగుతోంది. సమకాలీన తెలంగాణ రాజకీయాల్లో మరో ముఖ్యమైన అంశం యువత పాత్ర. రాష్ట్రం కోసం పోరాడిన యువతే నేడు ఉద్యోగాల కోసం పోరాడాల్సి వస్తుండటం ఒక విషాదకరమైన వాస్తవం. ఉద్యమ సమయంలో చూపిన త్యాగానికి తగిన గుర్తింపు దక్కలేదన్న భావన యువతలో నిరాశకు దారి తీస్తోంది. ఇది రాజకీయాలపై విశ్వాసాన్ని తగ్గించే ప్రమాదం ఉంది.అయితే తెలంగాణ ప్రజలు మౌనంగా ఉండటం లేదు. సామాజిక మాధ్యమాల ద్వారా, ప్రజా ఉద్యమాల ద్వారా, ప్రశ్నించే సంస్కృతి కొనసాగుతోంది. ఇది తెలంగాణ సమకాలీన రాజకీయాలకు ఒక సానుకూల సంకేతం. ప్రజలు తమ హక్కుల కోసం నిలబడగలిగితేనే ప్రజాస్వామ్యం బలపడుతుంది.తెలంగాణ రాజకీయాలు ఇకపై ఉద్యమ భావజాలాన్ని మరిచి అధికార రాజకీయాలకే పరిమితమైతే, ప్రజల ఆకాంక్షలు నెరవేరవు. రాష్ట్ర అభివృద్ధి, సమాన అవకాశాలు, సామాజిక న్యాయం అనే లక్ష్యాలను ముందుంచుకుని రాజకీయాలు సాగాల్సిన అవసరం ఉంది. నాయకులు ప్రజల మాట వినాలి, ప్రజల మధ్య నుంచే పాలన జరగాలి. ముగింపుగా చెప్పాలంటే, తెలంగాణ సమ కాలీన రాజకీయం ప్రజల చేతు ల్లోనే ఉంది. ఉద్యమ స్ఫూర్తిని బతికించి, ప్రశ్నించే పౌరులుగా మారినప్పుడే తెలంగాణ ఆశిం చిన బంగారు భవిష్యత్తు సాధ్య మవుతుంది. ప్రజల కోసం పోరాడిన రాష్ట్రం, ప్రజల చేతుల్లోనే ముందుకు సాగాలి.

**పీసరి రవీంధర్**
**మానాల**




# సావిత్రిబాయి పూలేకి భారతరత్న ప్రకటించాలి

**కందుల సంధ్యారాణి**
**జనోదయ : మంచిర్యాల**




మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బీసీ సమాజ్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి చౌరస్తాలో గల రామసుధా హోటల్ లో సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా బీసీ మహిళా చైతన్య సదస్సు కార్యక్రమాన్ని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ రాష్ట్ర నాయకురాలు కందుల సంధ్యారాణి ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చేసిన త్యాగం వల్లే మనం ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నామని, అణగారిన వర్గాల,బహుజనులే కాకుండా అగ్రవర్ణాల్లోని మహిళల కోసం పోరాటం చేసి అందరూ చదవాలని,విద్య ద్వారా మాత్రమే సమాజంలోని అసమానతలు రూపు మాపుతాయని,విద్య సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుంది కాబట్టి అందరూ చదువుకోవాలని చెప్పి ఎన్ని అవమానాలు వచ్చినా ఎదుర్కొని పోరాడి ముందుండి చదువులు చెప్పిన భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచిన మహోన్నతమైనా మహిళామని,సంఘ సేవకురాలు, గొప్ప రచయిత్రి సావిత్రి భాయి పూలే అని అన్నారు.అంతే కాకుండా మంచిర్యాల జిల్లా కేంద్రంలో జ్యోతిరావు సావిత్రి భాయ్ పూలే దంపతుల విగ్రహాలు పెట్టాలని అన్నారు, అదేవిధంగా ప్రతి ఇంట్లో మహనీయుల ఫోటోలు పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ మహిళా నాయకురాలు అందే మంగ,మాజీ కౌన్సిలర్ బండి పద్మ, బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఉదారి చంద్ర మోహన్ గౌడ్,బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చేరాల వంశీ,బీసీ నాయకురాలు అరికెల హేమలత,న్యాయవాది గుండారం పద్మ,బీసీ నాయకులు కర్ణ శ్రీధర్,బీసీ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అకిరెడ్డి శంకర్, మహిళా అధ్యక్షురాలు ఎర్రం సువర్ణమహిళా నాయకురాలు పద్మ ఆకుతోట,వైద్య భాస్కర్, బొలిశెట్టి లక్ష్మణ్,దాసరి శ్రీదేవి, బూర్ల జ్యోతి,తోట పద్మావతి, నాగలక్ష్మి, కొసరి జయప్రద,పల్లె తిరుమల యాదవ్,బిమిరి విజయ,తూటి సరస్వతి పాల్గొన్నారు.

## అధికారులను సన్మానించిన
## మామిడి గట్టు పాలక వర్గం



**జనోదయ, మందమర్రి జనవరి 3:** మండలంలోని మామిడి గట్టు గ్రామానికి చెందిన నూతన పాలకవర్గం సభ్యులు మండల అధికారులను ఘనంగా సన్మానించారు. శనివారం మండల కేంద్రంలో తహసీల్దార్ సతీష్ కుమార్ , ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సుంకరి సతీష్, గడ్డం సతీష్ గౌడ్, దుర్గం కుమార్,వేల్పుల రవి, దుర్గం శ్రీనివాస్, గడ్డం శ్రీధర్‌లు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాజెక్టు మట్టి లారీలపై
## కొనసాగుతున్న ఆందోళనలు



**జనోదయ, జైపూర్ జనవరి 03**


మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలో నర్సింగాపూర్ లో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాజెక్టు పనుల కోసం వెళ్లే మట్టి లారీల వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయని జైపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆందోళనలు కొనసాగుతున్నాయి. శనివారం నర్సింగాపూర్ బస్టాండ్ సమీపంలో స్థానిక గ్రామస్తులు మట్టి లారీలను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పనుల కోసం పరిమితికి మించిన మట్టిలోడుతో, మితిమీరిన వేగంతో లారీలు వెళుతున్నాయని వాపోయారు.డ్రైవర్లు మద్యం సేవించి నిర్లక్ష్యంగా ఇష్టారీతిలో రోడ్లపై లారీలను పార్కు చేస్తున్నారని ఆరోపించారు.లారీల వేగానికి దుమ్ము ,ధూళి ఇళ్లలోకి చేరి ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. బస్టాండ్ సమీపంలో ప్రధాన రహదారిపై వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలని పోలీసు వారిని ఇది వరకే కోరామని తెలిపారు.బ్యారికేడ్‌ల ఏర్పాటుకు మండల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల కాలంలో కుందారం, బెజ్జాల గ్రామాల్లో లారీలను అడ్డుకున్న సందర్భాలను గుర్తు చేశారు.

# జేఏసీ ఆధ్వర్యంలో
# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**జనోదయ :మంచిర్యాల**



మంచిర్యాల జిల్లా చెన్నూరు మున్సిపాలిటీలో బహుజనుల ఆత్మగౌరవం, విద్య, సమానత్వానికి పూలే దంపతుల ఆలోచనలు దిక్సూచి అని సిద్ది రమేష్ యాదవ్ అన్నారు.చెన్నూరు పట్టణంలో బిసి,ఎస్సి , ఎస్టి ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళా విముక్తి ఉద్యమ పితామహురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూరు పట్టణంలోని పూలే చౌక్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బిసి,ఎస్సి, ఎస్టి -జేఏసీ నాయకులు సిద్ది రమేష్ యాదవ్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు మాత్రమే కాదు, కుల, లింగ, వర్గ వివక్షలపై తిరుగుబాటు చేసిన మహనీయురాలు. అక్షర జ్ఞానం లేని సమాజాన్ని అంధకారంలోకి నెట్టే శక్తులకు ఎదురు నిలబడి, విద్యనే ఆయుధంగా చేసుకుని బహుజనుల ఆత్మగౌరవానికి బాటలు వేసిన చరిత్రాత్మక వ్యక్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు.సమాజంలో మహిళలకు, శూద్రాతిశూద్రులకు విద్య నిషేధించబడిన కాలంలో, రాళ్లు, మట్టితో కొట్టినా, తిట్లు, అవమానాలు ఎదురైనా వెనక్కి తగ్గకుండా బాలికల కోసం పాఠశాలలు స్థాపించిన దృఢ సంకల్పం సావిత్రిబాయి పూలేదని గుర్తు చేశారు. జ్యోతిబాపూలేతో కలిసి ఆమె నడిపిన విద్యా ఉద్యమాలు, సామాజిక సంస్కరణలు ఈనాటికీ దేశానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.బహుజన సమాజానికి విద్య, సమానత్వం, న్యాయం అందాలంటే పూలే దంపతుల ఆలోచనలు కేవలం సభలకే పరిమితం కాకుండా ప్రభుత్వ విధానాలుగా మారాలి. పూలేలు చూపిన దారి నేటి తరానికి దిక్సూచి. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుంది అని సిద్ది రమేష్ యాదవ్ స్పష్టం చేశారు.అనంతరం బీసీ ఎస్సీ ఎస్టీ-జేఏసీ తరపున ప్రభుత్వం మరియు పాలకులకు పలు కీలక డిమాండ్లను ప్రకటించారు. బహుజన సమాజం ఎదుర్కొంటున్న వివక్ష, అన్యాయం, అసమానతలను నిర్మూలించాలంటే ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ముందుకు రావాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సాధన బోయిన కృష్ణ, పర్స శ్రీనివాస్, శ్యాంసుందర్ దేవుడా, నావజ్, పుప్పాల ప్రవీణ్ , ధరణి సంతోష్, తుమ్మ రమేష్,అడ్డూరి సమ్మయ్య, పిల్లల మర్రి రాజబాపు, పిట్టల రవి, ఎర్రోళ్ల సంజీవ్, రాజేష్, జడల మల్లేష్, మద్దూరి రాజేందర్, పడాల వెంకన్న, పున్నం, మల్లేష్, శ్రీనివాస్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వేలాల గట్టు మల్లన్న స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం

### ఎంపీ వంశీకృష్ణ

**జనోదయ : జైపూర్**



భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శనివారం జిల్లాలోని జైపూర్ మండలం వేలాలలో గల గట్టు మల్లన్న స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.సి. అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ గట్టు మల్లన్న స్వామి ఆలయ అభివృద్ధికి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. మల్లన్న స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్లు, ఆలయ ప్రాంగణంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని, ఈ క్రమంలో రహదారి ఏర్పాటుకు అవసరమైన అటవీ శాఖ అనుమతుల ప్రక్రియ త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎం.పి. లాడ్స్ క్రింద నిధులు కేటాయించి ఆలయ పరిధిలో అభివృద్ధి చర్యలు చేపడతామని, జిల్లా అభివృద్ధికి కటుబడి ఉంటామని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉప తహసిల్దార్, జైపూర్ పోలీస్ శాఖ వారు వివిధ గ్రామాల సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి

### లేకుంటే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జనోదయ:జైపూర్:**



ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థినీ, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి మధ్యాహ్న భోజనం మెనూ అమలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన తాగునీరు, విద్యుత్, విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా సావిత్రిబాయి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. విద్య అజ్ఞానాన్ని దూరం చేస్తుందని తెలియజేస్తూ బాలిక విద్యను ప్రోత్సహించారని, మహిళల హక్కుల కోసం తన వంతు కృషి చేశారని తెలిపారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






# ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి



**జనోదయ, మందమర్రి జనవరి 3:**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం పట్టణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం పట్టణ యూత్ అధ్యక్షులు ముడారపు శేఖర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్ లు మాట్లాడారు. స్త్రీ అభ్యుదయ వాది, సంఘసంస్కర్త, సత్య శోధక మండలి సహ వ్యవస్థాపకురాలు, స్త్రీ విద్య, హక్కులకు కృషి చేసిన వీర వనిత, సామాజిక రుగ్మతలపై పోరాడి, అణగారిన వర్గాలకు అండగా నిలబడిన దీర వనిత సావిత్రిబాయి పూలే అని ఆమె సేవలను కొనియాడారు. మహిళల పట్ల వివక్ష నెలకొన్న ఆ రోజుల్లోనే మహిళల హక్కుల కోసం కృషి చేస్తూ దేశంలోనే మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా బాధ్యతలు చేపట్టి మహిళాల సంక్షేమానికి విశేష కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ ఉపాధ్యక్షులు రాయబారపు కిరణ్, తడిగొప్పుల రవి రాజా, మడ్డి వేణుగోపాల్ గౌడ్, ఎండి కలీం, నల్లగొండ రమేష్, సత్యనారాయణ, చింతల రమేష్, నాగరాజు, అయాన్, వంశీలు పాల్గొన్నారు.

# ఆర్పిఐ(ఎ)ఆధ్వర్యంలో సావిత్రి బాయి జయంతి



**జనోదయ ,మందమర్రి జనవరి 3:**

సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు ఆర్పీఐ(ఎ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మనో వికాస్ పాఠశాలలో శనివారం నిర్వహించిన రిపబ్లికన్ పార్టీ పార్టీ (అథవాలే) పార్టీ ఉపాధ్యక్షుడు పార్టీ ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్ సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు పెన్నులు, నోటు పుస్తకాలు, పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో దళితులు అణగారిన వర్గాల వారి సంక్షేమానికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పీఐ (ఎ) రాష్ట్ర కార్యదర్శి గుడికందుల తిరుపతి, జిల్లా అధ్యక్షులు ఎండి రహమత్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు గరిగే వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి దర్శనాల వెంకటస్వామి జిల్లా నాయకులు పులిపాక శ్రీనివాస్, లక్కాకుల శ్రీనివాస్, మామిడిపల్లి ప్రకాష్, ఉప్పలేటి శంకర్, కొప్పుల సంజీవ్, రాధారపు శంకర్, భారతపు తిరుపతిలు పాల్గొన్నారు.

# అసంపూర్తి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి
# నిధులు మంజూరు చేయాలి

**రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్**

**జనోదయ , గోదావరిఖని**

రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం అసెంబ్లీలో జరిగిన సమావేశంలో ఆయన నియోజకవర్గ అభివృద్ధి గురించి ప్రస్తావించారు. గోదావరి నది పరీ వాహక ప్రాంతంలో నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టామని... అయితే ప్రతి సారి గోదావరి వచ్చే సమయంలో ఈ నిర్మాణాలు నది వరద నీటితో నిండుకుంటున్నాయని పేర్కొన్నారు. అలా కాకుండా ఈసారి ప్రత్యేక నిధులు కేటాయిస్తే మరమ్మతులు చేసి నిరుపేదలకు అంది ద్దామని పేర్కొన్నారు. వైయస్సార్ సర్కారు హయాంలోనే సుమారు 18వేల మందికి ఇళ్ల పట్టాలు ఇ చ్చామని గుర్తు చేశారు. అలాగే ఈసారి ఈ ప్రాంతంలో కాంట్రాక్టు కార్మికులు అధికంగా ఉన్నారని... వారి బతుకుదెరువు కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేద్దామని పేర్కొన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క పరిశీలించి ఇళ్ల నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఆయన ప్రత్యేకంగా కోరారు.



# బాలిక విద్యతోనే సమాజం అభివృద్ధి

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 3:**

బాలిక విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలంలో మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మహిళల చదువుకు విశేషంగా కృషిచేసిన సావిత్రిబాయి పూలే జయంతి రోజు విగ్రహావిష్కరణ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇల్లు బాగుంటేనే సమాజం బాగుంటుందని తెలిపారు. సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి బాల్యవివాహాలు, సతీసహగమనం లాంటి దురాచారాలను అరికట్టగలిగిందన్నారు. భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే అందించిన సేవలు ఎనలేనివన్నారు. మాలి కుల స్తుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసు కెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు, మాలి



కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎంపీ లాడ్స్ నిధులను కేటాయిస్తానని చెప్పారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల లో రూ 5 వేల కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు మంజూరయ్యాయని చెప్పారు. మంచిర్యాల జిల్లాలో వందే భారత్ రైలు నిలుపుదల చేయడంతో ఎంతోమందికి ఉపయోగకరంగా మారిందన్నారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. విద్య ప్రాముఖ్యతను ప్రజలకు వివరిస్తున్నట్లు చెప్పారు. విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమైతుందన్నారు. మహిళా విద్యతో కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని చేపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామచందర్, డిసిసి అధ్యక్షులు రఘునాథరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎంవి నర్సింగరావు,అధికారులు పాల్గొన్నారు.

**ఆటో యూనియన్ నాయకుల**

# ముందస్తు అరెస్ట్



**జనోదయ మందమర్రి జనవరి 3:**

రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి తరలి వెళ్లకుండా పట్టణంలోని ఆటో యూనియన్ సభ్యులను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునివ్వగా పట్టణంలోని ఆటో యూనియన్ సభ్యులను శనివారం తెల్లవారుజామున పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు మొయ్య రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు. కాగా అరెస్ట్ అయిన వారిలో తడిగొప్పుల రవిరాజా, బత్తిని రాజేష్, పంబాల శ్రీనివాస్, చొప్పరి లక్ష్మణ్‌లున్నారు.

# బెల్లంపల్లిపై మంచు దుప్పటి

**జనోదయ, బెల్లంపల్లి, డిసెంబర్ 3:**

బెల్లంపల్లి పట్టణాన్ని శనివారం మంచు దుప్పటి కమ్మేసింది. ఉదయం 8 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కాశ్మీర్ ను తలపించే వాతావరణం కనిపించింది. సూర్యుడే చిన్నబోయి చంద్రునిలా చల్లగా మారిన వింతైన దృశ్యం ఆవిష్కరించింది. దట్టమైన మంచు తెర కమ్మేయడంతో పట్టణంలో చల్లని చీకటి వాతావరణం నెలకొంది. పెద్ద పెద్ద భవంతులు, రహదారులు కనిపించని పరిస్థితి తలెత్తింది. ఉదయం వేళ రోడ్లపై లైట్లు వేసుకొని వాహనాలు నడపాల్సి వచ్చింది. ఉదయం వాకింగ్‌కు వెళ్లినవారు దట్టమైన పొగలో ఒకరికి ఒకరు కనిపించని పరిస్థితి నెలకొంది. బెల్లంపల్లి తిలక్ క్రీడా మైదానం మొ



త్తం మంచు దుప్పటి ఆవరించింది. బెల్లంపల్లి పాత బస్టాండ్, కన్నాల ఫ్లైఓవర్, కాల్ టెక్స్, మంచిర్యాల ఫ్లై ఓవర్ బ్రిడ్జిలపై మంచు చీకట్లు కమ్మేసి రహదారులు కనిపించని చీకటి దృశ్యం ఆవిష్కృతమైంది. 40 ఏళ్లుగా బెల్లంపల్లిలో ఎప్పుడు చూడని దట్టమైన మంచును చూడడం ప్రజలకు ఒకింత ఆశ్చర్యం కలిగించింది.

# సావిత్రి భాయి పూలె త్యాగం మరువలేనిది

**మైసగళ్ల బుచ్చేంద్ర మాదిగ**

**హత్నూర : జనోదయ, జనవరి 3**

హత్నూర మండలం లో దౌల్తాబాద్ సాయి రిషి ఒకేషనల్ కాలేజీలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరుపుకున్నారు. ముచ్చూరి సాయిలు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ భారతదేశం మొదటి ఉపాధ్యాయురాలు సమాజంలో అసమానతలను రూపుమాపడానికి మహిళల చదువుల కోసం ,అసమానతల నిర్మూలన కోసం కృషి చేసిన గొప్ప త్యాగధనురాలు పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే



ను విద్యార్థులు యువత అన్ని వర్గాల వాళ్ళు ఆదర్శంగా తీసుకొని నవ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిషి ఒకేషనల్ కాలేజ్ ప్రిన్సిపాల్ స్వామి ,వారి స్టాఫ్ ఎంఎస్పి అధ్యక్షులు గంధగళ్ళ వీరయ్య మాదిగ, బీఎస్పీ జిల్లా నాయకులు పవన్ కుమార్ ఎమ్మార్పీఎస్ నాయకులు నవీన్ మాదిగ సత్యం మాదిగ పాల్గొన్నారు.

# 'కల్కి-2' షూటింగ్‌కు సిద్ధం

'కల్కి 2898ఏడీ' చిత్రాన్ని ఓ విధంగా భారతీయ వెండితెర సంచలనం అని చెప్పాలి. ఎందుకంటే.. ఫ్రాంచైజీల్లో తొలిభాగం వెయ్యికోట్ల పైచిలుకు వసూళ్లను రాబట్టడం 'కల్కి 2898ఏడీ' విషయంలోనే జరిగింది. ప్రస్తుతం రెండో భాగం కోసం ప్రేక్షకులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అయితే.. ప్రభాస్ 'స్పిరిట్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. అది పూర్తయితే తప్ప ఆయన తర్వాత సినిమా గురించి ఆలోచించే పరిస్థితి లేదు. అందుకే.. 'కల్కి' బృందం షెడ్యూల్స్‌లో మార్పులు చేశారని వినికిడి. కథానుగుణంగా ఈ రెండో భాగంలో కమల్‌హాసన్ పాత్ర చాలా కీలకం. ఆయన పోషించే సుప్రీం యాస్కిన్ పాత్రకి సంబంధించిన సీన్స్ సెకండ్ పార్ట్‌లో ఎక్కువగా ఉంటాయట. అందుకే దర్శకుడు నాగ్ అశ్విన్ 'కల్కి 2' షూటింగ్‌ను కమల్‌హాసన్ పాత్రతో మొదలుపెట్టబోతున్నారట. దీనికోసం కమల్‌హాసన్ నుంచి బల్క్ డేట్స్ కూడా తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. త్వరలోనే ఈ సినిమా సెట్స్‌కి వెళ్తుందని తెలిసింది. ఇందులో సుప్రీం యాస్కిన్‌గా కమల్ విశ్వరూపం చూస్తారని చిత్రబృందం చెబుతున్నది. ప్రభాస్ మినహా, మిగతా వారందరితో కమల్ కాంబినేషన్ సీన్స్ తీస్తారట. ఆల్రెడీ సీజీ వర్క్ మొదలైందట. షెడ్యూల్ ప్రకారం సినిమా టాకీ పూర్తయితే.. 2027 చివర్లో విడుదల ఉంటుందని సమాచారం.



## సరికొత్త ప్రేమకథ 'వశం'



చేతన్, కావ్య, రాజీవ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'వశం'. స్వీయనిర్మాణ దర్శకత్వంలో కోన రమేష్ రూపొందిస్తున్నారు. గిరిజన ప్రాంతంతో పాటు నగర నేపథ్యంలో సాగే ప్రేమకథ ఇదని, ఆద్యంతం ఆసక్తికరమైన మలుపులతో ఆకట్టుకుంటుందని దర్శకనిర్మాత తెలిపారు. తెలుగు, కన్నడ భాషల్లో ఫిబ్రవరిలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: శంకర, సంగీతం: కిరణ్ తోటంబ్లే, నిర్మాతలు: కోన రమేష్, యెన్నంశెట్టి ఆంజనేయులు, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, కొరియోగ్రఫీ: కోన రమేష్.

# కొండగట్టు అంజన్న సేవలో పవన్ కల్యాణ్

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామిని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రూ.5.19 కోట్ల టీటీడీ నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని పవన్ కల్యాణ్ ఇలవేల్పుగా భక్తితో కొలుస్తారు. ఎన్నికల్లో విజయం సాధించిన తరువాత కొండగట్టు స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ అధికారులు, అర్చకులతో మాట్లాడినప్పుడు కొండగట్టు క్షేత్రానికి సుదూర ప్రాంతం నుంచి వచ్చే భక్తులు పడుతున్న ఇబ్బందులు దృష్టికి వచ్చాయి. దీక్ష విరమణ మండపం, విశ్రాంతి గదులతో కూడిన సత్రం అవసరమని అధికారులు, అర్చకులు కోరారు. ఆలయ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో వీటి నిర్మాణానికి పవన్ కల్యాణ్ ప్రతిపాదనలు చేశారు. ఇదే అంశాన్ని ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడంతో పాటు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడితో చర్చించారు. ఈ క్రమంలో కొండగట్టు అభివృద్ధి పనులకు రూ.35.19 కోట్ల మంజూరుకు టీటీడీ అంగీకారం తెలిపింది. ఈ నిధులతో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపడతారు. ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షలు



విరమించేలా మండపం నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు





Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208. RNI No - APTEL/2022/81596 .. Cell No - 8074124190 .... Printed At SUNDAY PRINTING PRESS,Rangareddy, Hyderabad - 500072 ..Cell No - 7386045673

స్వంత పార్టీ ఎమ్మెల్యేల ప్రవర్తనపై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్



# సభకు రండి.. తేల్చుకుందాం

## ➤ బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్

**సభకు రాకుండా తప్పించుకు తిరుగుతున్నారు**

**తోలుతీస్తామని.. ఇప్పుడేమో కుంటిసాకులా**

**కేసీఆర్ సభకు ఎందుకు రాలేదు?**

**బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభకు రాకుండా గులాబీ పార్టీ నేతలు తప్పించుకుతిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. బహిరంగ సభల్లో మాట్లాడటం కాదని.. సభకు రండి నిజాలు ఏంటో తెలుద్దామని సవాల్ విసిరారు.**



**హైదరాబాద్, జనవరి 3 :**

బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభకు రాకుండా గులాబీ పార్టీ నేతలు తప్పించుకు తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. బహిరంగ సభల్లో మాట్లాడటం కాదని.. సభకు రండి నిజాలు ఏంటో తేలుద్దామని సవాల్ విసిరారు. అసెంబ్లీలో కృష్ణా నది జలాలపై చర్చ పెట్టమని తాము అడగలేదని ప్రస్తావించారు. బీఆర్ఎస్‌ఎల్పీ సమావేశంలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ అడిగారని చెప్పుకొచ్చారు. అందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి కృష్ణా నదీ జలాలపై చర్చిస్తున్నామని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో 'నీళ్లు – నిజాలు'పై జరిగిన స్వల్పకాలిక చర్చలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ సభకు ఎందుకు రాలేదో కారణమే లేదని అన్నారు. హరీశ్‌రావుకు మాట్లాడే అవకాశాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చారని.. అయినా తాము సభకు రామని వెళ్లిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని తమను కోరారని.. అయితే మీ బట్టలు ఊడదీస్తామని ఒకరు, తోలు తీస్తామని మరొకరు మాట్లాడారని.. ఇప్పుడేమో కుంటసాకులు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. సభకు వచ్చి చర్చలో పాల్గొంటే ఎవరి బట్టలు ఎవరు ఊడదీయాలో ప్రజలే తేల్చేవారని అన్నారు. ప్రాజెక్టులపై నిలదీస్తామన్న కేసీఆర్ సభకు ఎందుకు రాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు సీఎం రేవంత్‌రెడ్డి. సభకు వచ్చి కేసీఆర్ దగ్గర ఉన్న సమాచారం ప్రభుత్వానికి ఇస్తారనుకున్నామని.. కానీ అసెంబ్లీకి ఎందుకు రావట్లేదో కారణం చెప్పాలని నిలదీశారు. కేసీఆర్ సూచనలు ఇస్తే తీసుకుందామని తాము అనుకున్నామని తెలిపారు. కృష్ణానీటిపై ఒకరోజు, గోదావరి నీటిపై మరో రోజు చర్చ పెట్టాలని అనుకున్నామని చెప్పారు. రెండేళ్లుగా ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సభకు వచ్చి కేసీఆర్ అనుభవాలు తమతో పంచుకోవాలని తాను పదేపదే ఆయన్ను కోరుతున్నామని అన్నారు. గతంలో మాజీ మంత్రి జానారెడ్డి, మల్లు భట్టి విక్రమార్క పోషించిన పాత్ర పోషించాలని తాము కోరామని తెలిపారు. జానారెడ్డి, భట్టిలను ఆనాడు అవమానించినా భరించి సభకు వచ్చి సలహాలు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు.

# ఎమ్మెల్యేల ప్రవర్తనపై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రవర్తనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శనివారం అసెంబ్లీలో 'నీళ్లు – నిజాలు'పై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ జరుగుతున్న సమయంలో పలువురు ఎమ్మెల్యేలు సభలో ఉండకుండా లాబీల్లో తిరగడంపై సీఎం రేవంత్ సీరియస్‌గా స్పందించారు. ప్రభుత్వం కీలక అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్న సమయంలో.. కొందరు ఎమ్మెల్యేలు సభకు గైర్హాజరు కావడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇది ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించే అంశమనిపేర్కొన్నారు. ప్రజలు అసెంబ్లీ సమావేశాలను గమనిస్తున్న వేళ ఎమ్మెల్యేలు మరింత బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సభలో లేని ఎమ్మెల్యేల తీరు.. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, విధానాలపై చర్చ జరుగుతున్నప్పుడు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా సభలో ఉండాలని, ప్రజలకు జవాబుదారీతనం చూపించాల్సిన అవసరం ఉందని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ విప్‌లకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. వెంటనే లాబీల్లో ఉన్న ఎమ్మెల్యేలందరినీ సభలోకి పిలిపించాలని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విప్‌లను ఆదేశించారు. శాసనసభలో క్రమశిక్షణ, హాజరు తప్పనిసరని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలు ప్రజల ముందుకు తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందని సీఎం గుర్తు చేశారు. అలాంటి సమయంలో సభకు దూరంగా ఎమ్మెల్యేలు ఉండటం సరైన పద్ధతి కాదని చెప్పుకొచ్చారు. ప్రతి ఎమ్మెల్యే పార్టీకి, ప్రభుత్వానికి జవాబుదారుడుగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

# అసెంబ్లీలో సీఎం అబద్ధాల వరద




**అత్యంత జుగుప్సాకరంగా వ్యాఖ్యలు**

**నిండు సభలో 'భడివే' వంటి బూతు పదాలా?..'నాలుక కోస్తా' అంటూ నేరప్రవృత్తి మాటలా?**

**స్పీకర్ వారించకపోవడం దురదృష్టకరం : హరీశ్**

**హైదరాబాద్, జనవరి 3 :** అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి అబద్ధాల వరద పారించారని, నిండు సభలో ఆయన చేసిన అసభ్యకరమైన, అత్యంత జుగుప్సా కరమైన మాటలను తెలంగాణ సమాజం క్షమించదని బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శనివారం అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 'నేడు అసెంబ్లీలో రేవంత్‌రెడ్డి అత్యంత జుగుప్సాకరమైన, అసభ్యకరమైన భాషలో అబద్ధాల వరద పారించాడు. అసెంబ్లీలో అబద్ధాలకు ఆస్కారం లేదంటూనే ఆసాంతం అబద్ధాలనే ప్రయోగించాడు' అని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రజాస్వామ్య దేవాలయమైన అసెంబ్లీవేదికగా 'భడివే' వంటి పరమ బూతుపదాన్ని ప్రయోగించిన రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రకమైన రేవంతు బూతు భాషను సభ్యసమాజం క్షమించదని అన్నారు. నిండు సభలో సీఎం హోదాలో నాలుక కోస్తానంటూ హింసాత్మకమైన, నేరప్రవృత్తితో అసెంబ్లీలో మాట్లాడటం రేవంత్ రాజకీయ నీచత్వానికి పరాకాష్ట అని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అతి వికృతంగా, సభ్య సమాజం తలదించుకునేలా యథేచ్ఛగా బూతులు ప్రయోగిస్తుంటే స్పీకర్ వారించకపోవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ న్యాయపోరాట ఫలితంగా రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్‌పై ఎన్జీటీ స్టే ఇస్తే అది తన గొప్పగా రేవంత్ ప్రచారం సిగ్గు చేటని దుయ్యబట్టారు. ఇరిగేషన్ విషయాల్లో రేవంత్‌కు బేసిక్ నాలెడ్జ్ లేదనే విషయం రుజువైందన్నారు.



# తెలంగాణ ఎన్నికల బరిలో జనసేన

❍పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలి

❍కొండగట్టు పర్యటనలో పార్టీ కార్యకర్తలకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం

❍పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఏపీ డిప్యూటీ సీఎం

తెలంగాణలో రానున్న అన్ని ఎన్నికల్లో.. అన్ని స్థానాల్లో జనసేన పోటీ చేస్తుందని, అందుకు తగ్గట్టుగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని ఆ పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లిలోని ఓ రిసార్ట్‌లో 400 మంది పార్టీ కార్యకర్తలతో పవన్‌కల్యాణ్ సమావేశమయ్యారు.



**కొడిమ్యాల :** తెలంగాణలో రానున్న అన్ని ఎన్నికల్లో.. అన్ని స్థానాల్లో జనసేన పోటీ చేస్తుందని, అందుకు తగ్గట్టుగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని ఆ పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పష్టంచేశారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లిలోని ఓ రిసార్ట్‌లో 400 మంది పార్టీ కార్యకర్తలతో పవన్‌కల్యాణ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాజకీయంగా ఎదగడానికి 10 ఏండ్ల సమయం పట్టిందని తెలిపారు. ఓడిపోయిన నేతలు బాధపడకూడదని, గెలిచిన వాళ్లు పార్టీ బలోపేతం కోసం కష్టపడాలని సూచించారు. అంతకుముందు జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజీలోని హెలిప్యాడ్ వద్ద మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సత్యప్రసాద్ పవన్‌కల్యాణ్‌కు స్వాగతం పలికారు. కార్యకర్తలతో సమావేశం తర్వాత పవన్‌కల్యాణ్ కొండగట్టుకు వెళ్లారు. అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మేడిపల్లి సత్యంతో కలిసి అంజన్న ఆలయంలో పూజలు చేశారు. రూ.31.35 కోట్లతో 96 గదుల ధర్మశాల నిర్మాణం, రూ.3.84 కోట్లతో 2200 మంది భక్తులు ఏకకాలంలో దీక్ష విరమించేలా మండప నిర్మాణం కోసం టీటీడీ బోర్డ్ చైర్మన్ బీఆర్ నాయుడుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2009లో ఎన్నికల ప్రచారంలో కరీంనగర్‌లో విద్యుత్ ప్రమాదం జరుగగా.. కొండగట్టు ఆంజనేయస్వామే తనను రక్షించారని అన్నారు. ఏపీ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అంజన్న దర్శనానికి వచ్చినప్పుడు వసతి గదులు, మండపం ఏర్పాటుకు చొరవచూపాలని అధికారులు, భక్తులు కోరినట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో ఏపీ శాసనమండలి విప్ హరిప్రసాద్, టీటీడీ పాలకమండలి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



# వరంగల్ ఎన్నికల బరిలో తెలుగుదేశం పార్టీ

**తెర ముందుకు రానున్న పాత క్యాడర్**

**లోకేష్ నాయకత్వంలో పనిచేసేందుకు నిర్ణయం**

**తెలంగాణలో ఎగరునున్న పచ్చ జెండా?**

**జనోదయ : వరంగల్ ప్రతినిధి :** ఉద్యమాల గడ్డ వరంగల్ జిల్లాలో పచ్చ జెండాలు రెపరెపలాడనున్నాయి. పార్టీ పునర్నిర్మాణ బాధ్యతలు పాత క్యాడర్ కే అప్పగిస్తారని తెలుస్తోంది. ఈ మేరకు గత వైభవ కీర్తిని నలుదిశలా చాటేందుకు ముఖ్య నేతలు పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించేందుకు సమాయత్తమవు తున్నట్లు ప్రచారం జరుగుతోంది. తెలుగుదేశం పార్టీ ఈసారి ఎన్నికల్లో పోటీ చేస్తుందనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. ఇందుకోసం ముందుగా తెలంగాణ రాష్ట్రంలో ఆ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు పాత, కొత్త నాయకులు ప్రయత్నాలు మొదలు పెట్టేందుకు మంతనాలు జరిపేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొనసాగుతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఉనికిని చాటుకునేందుకుదుకు ప్రయత్నాలు చేయనున్నట్టు తెలిసింది. తెలంగాణ రాష్ట్రంలో టీడీపీకి చురుకైన నాయకుడికి పార్టీ పగ్గాలు అప్పగిస్తారనే ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు ఇచ్చిన బాధ్యతలు క్రమ శిక్షణతో నిర్వర్తించే నాయకుడిని అధ్యక్షుడిగా నియమించాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ వర్గాలు కోరనున్నాయి. రాష్ట్ర ఏర్పాటు తర్వాత పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ఎవరూ అంతగా ఆసక్తి చూపడం లేదని ఆ పార్టీ వర్గాలు ఆరోపించాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో పార్టీని విస్తృత పరచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పార్టీ హైకమాండ్ భావిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. మొత్తంగా పార్టీకి పూర్వవైభవం తీసుకువస్తే అందరికీ భవిష్యత్తు ఉంటుందని, అయితే కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రత్యామ్నాయ పార్టీగా టీడీపీ ఉనికిని చాటుకోవచ్చని పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. గతంలో టీడీపీలో చురుగ్గా పనిచేసిన వరంగల్ నుంచి కొందరు నాయకులు, కార్యకర్తలు ఇప్పటికీ ఆ పార్టీలో పనిచేయడానికి



సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే వారంతా మంచి నాయకత్వంలో పనిచేయాలని ఎదురు చూస్తున్నారు. ప్రజలతో మంచి సంబంధాలు కలిగి, నిత్యం కార్యకర్తలకు అండగా ఉండే నాయకుడయితే అందరికీ బాగుంటుందని ఆశిస్తున్నారు. ఆ దిశగా పార్టీ అధిష్టానం తగిన చర్యలు తీసుకోవాలని కార్యకర్తలు కోరుతున్నారు. పరిస్థితుల నేపథ్యంలో కొందరు నాయకులు, కార్యకర్తలు స్తబ్దుగా ఉన్నట్లు సమాచారం. బలమైన నాయకుడొస్తే మళ్ళీ పాత క్యాడర్ మొత్తం బయటికొస్తుందని, తెలుగుదేశం పార్టీలో చేరతారని ఆ పార్టీ సీనియర్ నాయకులు కొందరు ధీమా వ్యక్తం చేశారు. చిన్నస్థాయి కార్యకర్తలనే గాకుండా అందరినీ గౌరవించడం ఆ పార్టీ నాయకత్వానికి మొదట్నుంచీ ఉందని, అంతే కాకుండా క్రమ శిక్షణ కలిగిన ఏకైక పార్టీ అని కార్యకర్తలు, నాయకులు కొందరు నాటి పరిస్థితులను గుర్తుచేశారు. ఏది ఏమైనా తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు సమన్వయంతో కృషి చేస్తామని కొందరు సీనియర్ నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేశారు. ఇదిలావుంటే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొండగట్టు దేవస్థానానికి శనివారం వచ్చిన సందర్భంలో చేసిన వ్యాఖ్యలు కూడా ఈ ప్రచారానికి బలాన్ని చేకూరుస్తు న్నాయి. తెలంగాణలో అన్ని ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తుందని పవన్ కళ్యాణ్ చెప్పడం వెనక వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కూడా కూటమి ఉంటుందనే సంకేతాలను ఇస్తోంది. ఈ కూటమిలో బీజేపీ,జనసేన, తెలుగుదేశంతో పాటు ఇంకెవరైనా పార్టీ జతకడుతుందా అనే చర్చకూడా ఉంది.